# విశ్వాస ప్రమాణములు

## యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘము

మేము నిత్యుడగు తండ్రియైన దేవుని, మరియు ఆయన కుమారుడైన యేసు క్రీస్తును మరియు పరిశుద్ధాత్మను నమ్ముచున్నాము.

2 మానవులు ఆదాము అతిక్రమము కొరకు కాక తమ స్వంత పాపముల కొరకు శిక్షింపబడుదురని మేము నమ్ముచున్నాము.

3 మానవాళి క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము ద్వారా సువార్త యొక్క చట్టము మరియు నియమములకు విధేయులగుట ద్వారా, రక్షించబడుదురని మేము నమ్ముచున్నాము.

4 సువార్త యొక్క మొదటి సూత్రములు మరియు విధులు: మొదటిగా ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసము, రెండవది పశ్చాత్తాపము, మూడవది పాప పరిహారముకై ముంచుట ద్వారా బాప్తీస్మము, నాల్గవది పరిశుద్ధాత్మ వరము కొరకు హస్తనిక్షేపణము అని మేము నమ్ముచున్నాము.

5 ఒక మనుష్యుడు ప్రవచనము ద్వారా మరియు అధికారముగల వారి హస్తనిక్షేపణము ద్వారా సువార్త ప్రకటించుటకు మరియు సువార్త విధులను నిర్వర్తించుటకు దేవుని చేత పిలవబడవలసియున్నదని మేము నమ్ముచున్నాము.

6 అపొస్తలులు, ప్రవక్తలు, పాస్టర్లు, బోధకులు, సువార్తీకులు మొదలగు వారుండిన ఆది సంఘ పరిపాలనను మేము నమ్ముచున్నాము.

7 భాషా వరములను, ప్రవచనములను, బయల్పాటులు, దర్శనములు, స్వస్థత, భాషాంతర తర్జుమాలు మొదలగువాటిని మేము నమ్ముచున్నాము.

8 బైబిలు సరిగా తర్జుమా చేయబడినంత వరకు దేవుని వాక్యమని మేము నమ్ముచున్నాము; మోర్మన్ యొక్క గ్రంథము కూడ దేవుని వాక్యమని మేము నమ్ముచున్నాము.

9 దేవుడు బయల్పరిచినవన్నియు, ఇప్పుడు బయల్పరచు-చున్నవన్నియు, మేము నమ్ముచున్నాము, మరియు దేవుని రాజ్యమునకు సంబంధించిన అనేక గొప్ప ముఖ్యాంశములు దేవుడు ఇంకను బయల్పరచునని మేము నమ్ముచున్నాను.

10 పది గోత్రములు పునరుద్ధరింపబడుననియు మరియు ఇశ్రాయేలీయులు సమకూర్చబడుదురని, సీయోను (క్రొత్త యెరూషలేము) అమెరికా ఖండములో నిర్మించబడుననియు, క్రీస్తు భూమిమీద స్వయముగా రాజ్యమేలుననియు, భూమి రూపాంతరమును పొంది పరదైసు మహిమను పొందుననియు మేము నమ్ముచున్నాము.

11 మన మనస్సాక్షి ప్రబోధించిన ప్రకారము అద్వితీయ దేవుని ఆరాధించు అధికృతను కలిగియున్నామని మేము చెప్పుచున్నాము మరియు మనుష్యులు అందరు ఈ అధికృతను కలిగియుండుటకు వారు ఎలా అయిననూ, ఎక్కడయినను, ఏవిధముగానయినను ఆరాధించుటను అనుమతిస్తాము.

12 చట్టమునకు లోబడుచు, గౌరవించుచు, మరియు ఆమోదించుటలో రాజులు, అధ్యక్షులు, పారిపాలకులు, మరియు న్యాయాధిపతులకు లోబడియుండుటను మేము నమ్ముచున్నాము.

13 నమ్మకము, సత్యము, పరిశుద్ధత, ఉపకారత్వము, శౌశీల్యత, మరియు మనుష్యులందరికీ మంచి చేయుటందు మేము నమ్ముచున్నాము; పౌలు యొక్క బోధనను మేము అనుసరించుచున్నామనియు చెప్పుదుము—మేము అన్ని విషయములను నమ్ముచున్నాము, మేము అన్నియు ఆశించుచున్నాము, మేము చాలా విషయాలను సహించి-యున్నాము, అన్ని విషయములందు సహించుటకు ఆశించుచున్నాము. అయితే ఏదైన పవిత్రమైన, రమ్యమైన లేక ఖ్యాతిగలవి లేక స్తుతిపాత్రమైనవి ఉన్నచో వాటిని మేము అనుసరించి వెదకెదము.

JOSEPH SMITH.

యేసు క్రీస్తు
యొక్క కడవరి దిన
పరిశుద్ధుల సంఘము

యేసు క్రీస్తు
యొక్క కడవరి దిన
పరిశుద్ధుల సంఘము

అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. 1/11. 1/11. విశ్వాస ప్రమాణముల యొక్క అనువాదము. Telugu. 64370 421

TELUGU
4 02643 70421 3
64370 421